అతివేగం బలి... నిందితుడికి రెండేళ్ల జైలు

గద్వాల, వుదయం

అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతికి కారణమైన నిందితుడికి కోర్టు రెండేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. గద్వాల్ ఫస్ట్ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు నిందితుడు సాయికుమార్‌కు రూ.2,000 జరిమానా కూడా విధిస్తూ తీర్పు వెలువరించింది. ప్రమాదం గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామానికిచెందిన గుర్రం నరేష్ తదితరులు 2018 జూన్ 20న టాటా ఏసీ వాహనంలో మంత్రాలయానికి వెళ్లారు. మరుసటి రోజు మధ్యాహ్నం తిరుగు ప్రయాణంలో గట్టు మండలంలోని చమన్ ఖాన్ దొడ్డి స్టేజ్ సమీపంలో డ్రైవర్ సాయికుమార్ వాహనాన్ని వేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో అదుపుతప్పి రోడ్డు నుంచి దిగి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఐదుగురికి తీవ్ర గాయాలు కాగా, పెద్ద బుచ్చన్న చికిత్స పొందుతూ జూన్ 23న మృతి చెందాడు. కోర్టులో రుజువుఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేశారు. సాక్ష్యాధారాలు సమగ్రంగా సమర్పించడంతో నిందితుడి తప్పు రుజువై కోర్టు శిక్ష విధించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమర్థవంతంగా వాదనలు వినిపించడంకీలకంగా మారింది. కఠిన చర్యలు తప్పవు అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌పై కఠిన చర్యలు కొనసాగుతాయని కన్విక్షన్ రేటు పెంపు పై పోలీసులు దృష్టిసారించినట్లు తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కొరత రానివ్వొద్దు..జిల్లా కలెక్టర్

అలంపూర్, వుదయం

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఇసుక కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ అలంపూర్ తహసిల్దార్ కార్యాలయంలో పలువురు అధికారులతో సమావేశమై మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు అధిక ధరలు చెల్లించి ప్రైవేట్ వ్యక్తుల నుంచి ఇసుక కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వం నుంచి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు సహకరించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం కావాలని, ప్రభుత్వ లక్ష్యం మేరకు నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. సెన్సస్ పై ఇప్పటికే జిల్లాలో కార్యకలాపాలు మొదలయ్యాయని, సంబంధిత అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకెళ్లాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయంలో రికార్డు గది, ఇతర పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం అలంపూర్ మున్సిపల్ కార్మికులు తమకు పెండింగ్ లో ఉన్న జీతాలను ఇప్పించాలని కలెక్టర్ ను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అలంపూర్ లోని నిర్మాణంలో ఉన్న పలు ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు.అనంతరం కలెక్టర్ అలంపూర్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులో తిరుగుతూ పలువురు రోగులు, సహాయకులతో మాట్లాడారు. ఫార్మసీ, ఎక్స్రే, డయాలసిస్ యూనిట్, తదితర విభాగాలను పరిశీలించారు. హాజరు రిజిస్టర్ తో పాటు పలు రికార్డులను పరిశీలించారు. ఓపిల సంఖ్య పెరగాలని, సబ్ సెంటర్స్ నుంచి రోగులను రెఫర్ చేయాల్సి వస్తే ప్రభుత్వ ఆసుపత్రులకే పంపించేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. టాయిలెట్స్ ను శుభ్రంగా ఉంచాలని, ఆసుపత్రిలో అనవసరమైన ఫర్నిచర్ తొలగించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అలంపూర్ ఆలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి దీప్తి, ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. బాల బ్రహ్మేశ్వర స్వామి, జోగులాంబ అమ్మవారిని కలెక్టర్ దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు స్వామి, అమ్మవార్ల ప్రసాదాలను కలెక్టర్ కు అందజేసి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అలంపూర్ దేవాలయాల విశిష్టతను కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలను పెద్ద ఎత్తున పెంచి పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో అలంపూర్ మండల ప్రత్యేక అధికారి విమల, తహసిల్దారు ప్రభాకర్, ఎంపీడీవో పద్మావతి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఇతర అధికారులు, తదితరులున్నారు.

జాతీయ స్థాయిలో తెలంగాణ పంచాయతీలకు ప్రతిష్టాత్మక అవార్డులు మంత్రి సీతక్క అభినందనలు

సంగారెడ్డి /వుదయం

గ్రామీణాభివృద్ధి మరియు సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరుస్తూ తెలంగాణ రాష్ట్రంలోని పంచాయతీలు జాతీయ స్థాయిలో మరోసారి తమ ప్రతిభను చాటుకున్నాయి. కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు (DDUPSVP) కింద రాష్ట్రానికి చెందిన పంచాయతీలు ప్రతిష్టాత్మక అవార్డులు సాధించడం గర్వకారణంగా నిలిచింది.వికారాబాద్ జిల్లా, కోటేపల్లి మండల పరిధిలోని మోతుకుపల్లి గ్రామ పంచాయతీ "గుడ్ గవర్నెన్స్" విభాగంలో జాతీయ అవార్డు అందుకుంది. గ్రామ స్థాయిలో పారదర్శక పరిపాలన, ప్రజల భాగస్వామ్యం, అభివృద్ధి కార్యక్రమాల సమర్థవంతమైన అమలు ద్వారా ఈ గుర్తింపు సాధించింది. అలాగే సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్వాడి గ్రామ పంచాయతీ "విమెన్ ఫ్రెండ్లీ పంచాయతీ" విభాగంలో జాతీయ అవార్డుకు ఎంపికైంది. మహిళా సాధికారత, భద్రత, సంక్షేమ కార్యక్రమాల అమలులో చూపిన కృషికి ఈ గౌరవం లభించింది. దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి మరియు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ముందంజలో ఉన్న పంచాయతీలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డులను ప్రదానం చేస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణకు రెండు విభాగాల్లో అవార్డులు రావడం పట్ల పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హర్షం వ్యక్తం చేశారు."తెలంగాణ రాష్ట్రానికి చెందిన గ్రామ పంచాయతీలు జాతీయ స్థాయిలో అవార్డులు సాధించడం ఎంతో గర్వకారణం. గ్రామీణాభివృద్ధి, పారదర్శక పాలన, మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇది నిదర్శనం. అవార్డులు అందుకున్న మోతుకుపల్లి, ఫసల్వాడి గ్రామ పంచాయతీల ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థాయి సిబ్బందిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ విజయాలు ఇతర పంచాయతీలకు ప్రేరణగా నిలుస్తాయి," అని మంత్రి తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల కమిటీ పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడితే క్రిమినల్ కేసులు..

సంగారెడ్డి వుదయం

నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న క్రమంలో.. ఎవరైనా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుల పేరుతో ఇల్లు, స్థలాలు ఇప్పిస్తామంటూ డబ్బులు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో అత్యధిక శాతం పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలోని వేల మంది పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందజేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పేరుతో సొంత స్థలము ఉంటే ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం, స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తోందని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన ప్రతి ఒక్కరికి వీటిని అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో కొందరు వ్యక్తులు పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, పట్టణాలు, డివిజన్లలో తిరుగుతూ ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామంటూ వేల రూపాయలు వసూలు చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించాలని గృహనిర్మాణ శాఖ జిల్లా పీడీ చలపతిరావు ను ఆదేశించారు. ఈ అంశంపైన వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అక్రమార్కులకు అధికారులు సహకరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో సర్వే జరుగుతుందని.. అతి త్వరలో అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డిఈ సుజాత, ఏఈ లు పాల్గొన్నారు.

రతంగ్ పాండు రెడ్డిని సన్మానించిన మండల నాయకులు

నారాయణపేట టౌన్, వుదయం

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమితులైన కే.రతంగ్ పాండ్ రెడ్డినీ బుధవారం మం డల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి సాయిబన్న, మండలనాయకులు వెంకట్ రాములు, బాలరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాసులు గణప, సర్పంచులు చంద్ర శేఖర్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తీర్చిన వార్డు మెంబర్ – అభినందించిన వీధి ప్రజలు

మక్తల్, వుదయం

ఉట్కూరు మండల పరిధిలోని బిజ్వార్ గ్రామ పంచాయతీలో గల 4వ వార్డ్ మెంబర్ గుడిసె చిన్న రాజు గత పది సంవత్సరాల నుండి త్రాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న వార్డ్ ప్రజలకు గ్రామ సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య, ఉప సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి తో మాట్లాడి పైపు లైన్ కు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డ్ ప్రజలు త్రాగునీటి సమస్య తీరడంతో హర్షం వ్యక్తం చూస్తూ ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ కొల్లంపల్లి అంజయ్య మాట్లాడుతూ గ్రామంలో రోడ్లులు,డ్రైనేజీలు, పారిశుద్యం తో పాటు ప్రజలకు త్రాగునీరు సమస్య తీర్చడనికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఐదు సంవత్సరాలలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుటకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు గుడిసె చిన్న రాజు, నేడుగం రాఘవేంద్ర, చెన్నా రెడ్డి, వెంకటేష్ గౌడ్, నాయకులు పత్తి ఆంజనేయులు, అశోక్, నరేష్, గుంతలి నర్సింహా, తిరుపతి, కె. బి. నరేష్, సప్పటి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

అధికారుల స్పందనతో దివ్యాంగ విద్యార్థినికి ట్రైసైకిల్ పంపిణీ

నారాయణపేట, వుదయం

అధికారుల సానుకూల స్పందనతో మండలంలోని అన్నాసాగర్ గ్రామానికి చెందిన దివ్యాంగ విద్యార్థిని అక్షర కలసాకారమైంది. బుధవారం ఆమెకు ట్రై సైకిల్‌ను అందజేయడంతో విద్యార్థిని ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.విద్యార్థిని రోజూ పాఠశాలకు వెళ్లే క్రమంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన స్థానిక పత్రికా విలేకరులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, వారు తక్షణమే స్పందించారు. జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి రాజేందర్ గౌడ్, క్షేత్ర స్థాయి అధికారి సాయి ప్రత్యేక చొరవ చూపి, 5వ వార్డు మెంబర్ పరబ్రహ్మం సహకారంతో విద్యార్థినికి ట్రై సైకిల్ అందేలా చర్యలు తీసుకున్నారు.తమ కుమార్తెకు ట్రై సైకిల్ మంజూరు చేసిన అధికారులకు, సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన విలేకరులకు తల్లిదండ్రులు బింగి వెంకటమ్మ, హనుమంతు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, శ్రీనివాస్ రెడ్డి, కే. అంజి, హరిజన్ మధు తదితరులు.

ఈనెల 25 నుండి బాల కేంద్రంలో వేసవి శిక్షణ శిబిరం

నారాయణపేట, వుదయం

చదువుతోపాటు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలిక్కి తీసేందుకు విద్యార్థులకు బాలకేంద్రంలో ఈనెల 25వ తేది నుండి సాయంత్రం 5గంటలనుండి 7గంటల వరకు 41రోజుల పాటు గాత్రం నృత్యం తబలా సీతార్ చిత్రలేఖనం పియానో కళాంశాలపై వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి బాలకేంద్ర కన్వీనర్ డాక్టర్ గోవిందరాజు, బాల కేంద్ర సూపరింటెండెంట్ మహి పాల్ రెడ్డి తెలిపారు. బుధవారం వేసవి శిక్షణ శిభిరంకు సంబందించిన కరపత్రంను డిఈవో ఆవిష్కరించి మాట్లాడారు. విద్యార్థులు వేసవి సెలవులను వృధా చేయకుండా తమకు నచ్చిన సాంప్రదాయ కళలు నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారి రాజేంద్ర కుమార్, ఎఫ్ ఏవో నాగభూషణం, మిడ్డే మిల్స్ ఇంచార్జ్ యాదయ్యాశెట్టి, సీనియర్ అసిస్టెంట్ ఉదయ బాను, బాల కేంద్ర సిబ్బంది సంగనర్సింహులు, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 6న ఫౌండేషన్ సభను జయప్రదం చేయండి– డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

వుదయం, దుబ్బాక

గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న హైదరాబాద్ లో జరిగే ప్రశ్నించే గొంతులుసాధించిన విజయాలపై రాష్ట్రస్థాయి సభను జయప్రదం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పిలుపునిచ్చారు. గద్దర్ ఫౌండేషన్ పోస్టర్ ను బుధవారం దుబ్బాకలో విడుదల చేశారు. ఈ సందర్భంగానాయకులు మాట్లాడుతూ ప్రజాయుద్ధ నౌక గద్దర్ పై కాల్పులు జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సభను నిర్వహిస్తారని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని తెలిపారు. ఏప్రిల్ 6న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటల నుండి జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాల సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, సిద్దిపేట జిల్లా డిబిఎఫ్ అధ్యక్షులు భీమ్ శేఖర్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యా సంఘం నాయకులు కమ్మర్పల్లి శివకుమార్, బ్లూ ఇండియా పార్టీ రాష్ట్ర యువజన నాయకులు రావణ ధర్మ తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ డేగా నిరసన.. లేబర్ కోడ్స్‌పై గద్వాల ఎల్ఐసి ఉద్యోగుల ఆగ్రహం

గద్వాల, వుదయం

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ లైఫ్ ఇన్సూ రెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎల్ఐసి ఉద్యోగులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో లంచ్ అవర్ డెమో నిర్వహిం చారు ఈ సందర్భంగా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి. రంగారావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు అమల్లోకి వస్తే స్థిరమైన ఉపాధి అవకాశాలు దెబ్బతిం టాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిక్స్‌డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ ద్వారా ఉద్యోగులను తాత్కాలికంగా ఉపయోగించి విసర్జించే పరిస్థితి ఏర్పడుతుందన్నారు ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థల్లో అప్రెంటిస్ పేరుతో తాత్కాలిక నియామకాలు పెరుగుతున్నా యని తెలిపారు సమ్మె హక్కుపై పరిమి తులు విధించడం నోటీసు కాలాన్ని 15 రోజుల నుంచి 60 రోజులకు పెంచడం వంటి నిబంధనలు కార్మిక హక్కులకు విరుద్ధమని విమర్శించారు సంఘటిత రంగాలను బలహీనపరిచేలా ఈ కోడ్‌లు ఉన్నాయని పేర్కొన్నారు మహిళల పని వేళలు సాంఘిక భద్రత, బాల కార్మికుల అంశాల్లో స్పష్టత లేకపోవడం ఆందోళన కరమన్నారు. వర్కర్స్ కమిటీలు గ్రీవెన్స్ కమిటీలు ఏర్పాటు చేసినా వాటిపై యాజమాన్యాధిపత్యం ఉండటం వల్ల పారదర్శకత లోపిస్తుందని అభిప్రాయ పడ్డారు కార్మికుల హక్కులను దెబ్బతీసే ఈ కోడ్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1ను బ్లాక్ డేగా పాటించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ పద్మావతి ఉదయ్ కుమార్ రాఘవేంద్ర, మల్లికార్జున్, శివశంకర్ అనిల్ కృష్ణ చైతన్య రంగయ్య సూరజ్ సుదర్శన్ శెట్టి శైలేష్ తదితరులు పాల్గొన్నారు.

యూనివర్సిటీ స్థాయిలో మహిళల ఖో -ఖో పోటీల్లో సత్తా చాటిన మక్తల్ విద్యార్థులు-

అభినందించిన ఎన్ ఐ ఎస్ ఖో - ఖో కోచ్, ఫిజికల్ డైరెక్టర్ బి.రూప

మక్తల్, వుదయం

పాలమూరు యూనివర్సిటీలో మార్చి 16, 17 తేదీలలో జరిగిన యూనివర్సిటీ స్థాయి మహిళల ఖో ఖో పోటీలలో మక్తల్ కు చెందిన డిగ్రీ విద్యార్థిని అనిత, హైదరాబాదులో బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ చేస్తున్న విద్యార్థిని సుష్మ (గురల్లపల్లి) అసమాన క్రీడా నైపుణ్యతను, క్రీడా ప్రతిభను చాటి సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ జాతీయ స్థాయి ఖో ఖో పోటీలకు ఎంపికైనట్లు ఎన్ ఐ ఎస్ ఖో ఖో కోచ్, ఫిజికల్ డైరెక్టర్ బి.రూప తెలిపారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఉమెన్స్ ఖో -ఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారినులు అనిత, సుష్మ ఈ నెల 2 నుండి 4 వరకు కర్ణాటక రాష్ట్రం ధారవాడ లో యూనివర్సిటీ లో జరుగు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఖో -ఖో ఉమెన్స్ టోర్నమెంట్లో పాల్గొంటారని కోచ్ బి.రూప తెలిపారు. సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జాతీయ స్థాయి ఖో ఖో ఉమెన్స్ పోటీలకు ఎంపికైన అనిత, సుష్మ క్రీడాకారిణులను ,అందుకు కృషిచేసిన కోచ్ బి.రూపను తెలంగాణ కోకో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాఘవరెడ్డి, నేతి కృష్ణమూర్తి, అడ్వైజర్ బి.గోపాలం, పాలమూరు యూనివర్సిటీ ఫిజికల్ డైరక్టర్ శ్రీనివాస్, విలియం, బాలరాజయ్య అభినందించారు.

చౌకధర డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల..ఆర్డీవో శ్రీనివాసరావు

గద్వాల, వుదయం

జిల్లాలో చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆర్డీఓ శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వివిధ గ్రామాలలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చౌక ధరల దుకాణాల డీలర్ల నియామకానికి సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేయబడినట్లు తెలిపారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం అలంపూర్ మండలంలోని అలంపూర్–2602009, క్యాతూర్–2601021 గ్రామాలు,ఉండవెల్లి మండలంలోని బోన్కూర్–2611010 గ్రామం, మానోపాడు మండలంలోని చండూరు–2609014, నారాయణపూర్–2609015,అయిజ మండలంలోని జడదొడ్డి–2605030, కూడకనూరు–2605038,అయిజ–2605046గ్రామాలు,అలాగే రాజోలి మండలంలోని పడమటి గార్లపాడు–2610001, పచ్చర్ల– 2610020 గ్రామాలు, వడ్డేపల్లి మండలంలోని పైపాడు–2612006 గ్రామం, ఎర్రవల్లి మండలంలోని వల్లూరు–2613001, రాజశ్రీ గార్లపాడు–2613006 గ్రామాలు, ఇటిక్యాల మండలంలోని మొగిలి రావలచెరువు గ్రామాలలో ఎఫ్.పి.ఎస్ డీలర్ ఖాళీలు భర్తీ చేయబడనున్నట్లు తెలిపారు. పై గ్రామాలకు చెందిన స్థానిక అర్హత కలిగిన అభ్యర్థులు ప్రభుత్వ మార్గదర్శకాలు, అర్హతలు, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ వారీగా ఖాళీల వివరాలు, అర్హతలు, అవసరమైన ధ్రువపత్రాలు, దరఖాస్తు విధానం సంబంధిత తహసీల్దార్ కార్యాలయాలలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో 15–04–2026 సాయంత్రం 5:00 గంటల లోపు సమర్పించవలసి ఉంటుందని, గడువు తేదీ అనంతరం అందిన దరఖాస్తులు ఏ విధంగానూ పరిగణించబడవని స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి కోరారు.

కెజిబివిలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ: 'మెనూ తప్పనిసరి.. శుభ్రత ముఖ్యం'

సిద్ధిపేట, వుదయం

సిద్ధిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ కె. హైమావతి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థినులకు అందుతున్న వసతులు, మధ్యాహ్న భోజన నాణ్యతను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందికి కీలక ఆదేశాలు జారీ చేశారు.భోజనశాలలో కలెక్టర్ సందేహాల నివృత్తిమధ్యాహ్న భోజన సమయంలో పాఠశాలకు చేరుకున్న కలెక్టర్, స్వయంగా వంటశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులకు వడ్డిస్తున్న బాగార అన్నం, మిల్మేకర్ కూర, సాంబారు, పెరుగు నాణ్యతను తనిఖీ చేశారు. ప్రతిరోజూ నిర్ణీత డైట్ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని అందించాలని స్పష్టం చేశారు. ముందుగా కూర, తర్వాతే అన్నం వడ్డించాలి. విద్యార్థినులు కూర్చున్న చోటకే వెళ్లి మళ్ళీ కావాల్సిన పదార్థాలను వడ్డించాలి అని సిబ్బందిని ఆదేశించారు. వంటగది పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఆత్మరక్షణకు 'కరాటే' ఆవశ్యంవిద్యార్థినులతో ముచ్చటించిన కలెక్టర్, ఆత్మరక్షణ విద్యల ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలల్లో ఉచితంగా అందిస్తున్న కరాటే శిక్షణను ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇది కేవలం శారీరక దృఢత్వానికే కాకుండా, ఆత్మస్థైర్యం, క్రమశిక్షణ మరియు ఏకాగ్రత పెంపొందించడానికి తోడ్పడుతుందని ఆమె తెలిపారు. పాఠశాల అటెండెన్స్ రిజిస్టర్ మరియు స్టాక్ రిజిస్టర్‌ను కలెక్టర్ క్షుణ్ణంగా వెరిఫై చేశారు. భద్రతా పరమైన చర్యల్లో భాగంగా విద్యాలయంలో వెంటనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్పెషల్ ఆఫీసర్ ను ఆదేశించారు.తీగుల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శనఅనంతరం, మండలంలోని తీగుల్ గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. రోగులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని మెడికల్ ఆఫీసర్‌కు దిశానిర్దేశం చేశారు. ఆసుపత్రిలో పెండింగ్‌లో ఉన్న మేజర్, మైనర్ రిపేర్ పనుల గురించి ఆరా తీశారు.

కొతలపూర్ శివారులో ప్రభుత్వ భూమిపై అక్రమ రహదారి..? గ్రామస్తుల ఆగ్రహం

సంగారెడ్డి వుదయం

సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం కుతబ్షహీపేట శివారు పరిధిలోని సర్వే నంబర్ 16లో ఉన్న సుమారు 2 ఎకరాల ప్రభుత్వ అసైన్డ్ భూమిపై వివాదం నెలకొంది. ఈ భూమిని గతంలో డా. కృష్ణయ్య కొనుగోలు చేసి మామిడి తోటగా అభివృద్ధి చేసినట్లు సమాచారం. ఆయన మరణం అనంతరం రెవెన్యూ అధికారులుభూమిని ఖరీజ్ ఖాతాలో నమోదు చేసి ప్రభుత్వ అధీనంలోకి తీసుకున్నారు.అయితే, రోడ్డుకు ఆనుకుని ఉన్న ఈ భూమిని వెనుక భాగంలో ఉన్న కొట్లాపూర్ శివారు పరిశ్రమ స్థలానికి వెళ్లే మార్గంగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పరిశ్రమ ఏర్పాటుకు భూమి చదును చేసే క్రమంలో ఎలాంట

గ్రామసభలను విజయవంతంగా నిర్వహించాలి

గ్రామ వార్డు సభల నిర్వహణపై అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

హనుమకొండ, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) :

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామసభలలో ప్రజలకు వివరించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ఆదేశించారు.

బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లతో గురువారం నిర్వహించే గ్రామ సభలకు చేయాల్సిన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద నిర్వహించే గ్రామ సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు పొందిన లబ్ధిదారులతో గ్రామసభలలో మాట్లాడించాలన్నారు. గ్రామాల అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికను తీర్మానం చేయాలన్నారు. గ్రామసభలలో ప్రజా ప్రతినిధులు పాల్గొనే విధంగా చూడాలన్నారు.

గ్రామసభల నిర్వహణ సంబంధించిన ఏర్పాట్ల గురించి కలెక్టర్ పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, డిఆర్డిఓ మేనశ్రీను, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, మున్సిపల్ అధికారులు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో సీసీ రోడ్డు ప్రారంభించిన తిరుపతి రెడ్డి

నల్లబెల్లి, ఏప్రిల్ 01(వుదయం):

నల్లబెల్లి మండలం కొండాపురం గ్రామంలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో మంజూరైన సిమెంట్ కాంక్రీట్ (సీసీ) రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ప్రత్యేక సహకారంతో ఈ నిధులు మంజూరు కాగా, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి పనులకు భూమిపూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చొరవతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ కాలనీల్లో రహదారుల అభివృద్ధికి ఈ నిధులు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అబ్బరబోయిన లలిత సురేష్, గుండ్లపాడ్ సర్పంచ్ అనిత శ్రీనివాస్, కొండలపల్లి సర్పంచ్ నరేష్, ఉపసర్పంచ్ వెంకన్న, గ్రామ కార్యదర్శి పృథ్వీరాజు. మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ చరణ్ సింగ్, బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి,

మండల కార్యదర్శి జిల్లా మునీందర్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్.మాజీ సొసైటీ డైరెక్టర్ చిట్యాల ఉపేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ నారాయణ, బత్తినీ మహేష్, డేగల కృష్ణ, వేముల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మండలంలో 'ప్రజా పాలన – ప్రగతి గ్రామ సభలు'

ఎంపీడీవో శ్రీనివాసరావు

నల్లబెల్లి, ఏప్రిల్ 1 (ఉదయం);

రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేడు (ఏప్రిల్ 2) నల్లబెల్లి మండల వ్యాప్తంగా 'ప్రజా పాలన - ప్రగతి గ్రామ సభలు' నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసరావు వెల్లడించారు. మండలంలోని మొత్తం 29 గ్రామ పంచాయతీలలో ఉదయం 10 గంటల నుంచి ఈ సభలు ప్రారంభం కానున్నాయి.

ప్రధాన అంశాలు:

ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో పాటు ఇతర కీలక సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ సభల లక్ష్యం. రైతు భరోసా. సాగుకు పెట్టుబడి సాయం. ఇందిరమ్మ ఇండ్లు.ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక తోడ్పాటు.మహాలక్ష్మి మహిళలకు నెలకు రూ.2,500 సాయం . ఉచిత బస్సు ప్రయాణం.గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్.సంక్షేమ భరోసా రూ.500 కే గ్యాస్ సిలిండర్ పంపిణీ. వ్యవసాయం సన్నరకం వడ్ల కొనుగోలుకు బోనస్ చెల్లింపు.సామాజిక భద్రత చేయూత పెన్షన్లు, కళ్యాణలక్ష్మి - షాదీ ముబారక్ పథకాలు. పౌరసరఫరాలు కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ.

అభిప్రాయ సేకరణ:

గ్రామ సభల వేదికగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలతో పాటు, పథకాల అమలు తీరుపై లబ్ధిదారుల అభిప్రాయాలను స్థానిక ప్రజల సూచనలను అధికారులు నమోదు చేసుకుంటారు. ప్రభుత్వ పథకాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలి. మండల ప్రజలు, రైతులు, మహిళలు పెద్ద సంఖ్యలో గ్రామ సభలకు హాజరై తమ అమూల్యమైన సూచనలు అందించి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.మండల యంత్రాంగం ఇప్పటికే ఈ సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవడానికి పథకాల వివరాలు తెలుసుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసరావు కోరారు.

14 సం,ల నుండి 15 సం.లలోపు బాలికలకు హెచ్ పివి ఉచితంగా టీకా



మండల వైద్య అధికారి డాక్టర్ జ్యోతి.

ఖానాపురం, ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి):

మండలంలోని 21 గ్రామపంచాయతీల పరిధిలోని 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు బాలికలందరూ హెచ్ పివి టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలని ఈటీకా వేయించుకోవడం వల్ల బాలికలకు వ్యాపించే పలు రకాల క్యాన్సర్లను హెచ్ పివి టీకా అరికడుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ జ్యోతి తెలిపారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని గ్రామ సర్పంచ్ దాసరి రమేష్ తో కలిసి హెచ్ పివి టీకాను వైద్య అధికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ బాలికలకు వ్యాపించే గర్భాశయ క్యాన్సర్,జననేంద్రియ క్యాన్సర్, గొంతు క్యాన్సర్,

హ్యూమన్ పాపిలోమా వైరస్ కు సంబంధించిన క్యాన్సర్లను హెచ్ పివి టీకా అరికడుతుందని బాలికలకు మండల ప్రజలకు వైద్యాధికారి తెలుపుతూ, ఆరోగ్య కేంద్రంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంటలోపు హెచ్ పివి టీకాను ఉచితంగా ఆరోగ్య కేంద్రంలో వేస్తారని మండల వ్యాప్తంగా 14 సంవత్సరాల నుండి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలకు తెలుపుతూ వ్యాక్సిన్ వేసుకునే బాలికలు తప్పనిసరిగా ఆధార్ కార్డు ఒరిజినల్ గాని జిరాక్స్ గాని తమ వెంట తీసుకురావాలని బాలికలకు వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యుడు గుల్లపల్లి విజయ్, ఫార్మసీ ఆఫీసర్ శ్రీనివాసచారి, హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, నర్సింగ్ ఆఫీసర్ సబిత, శిరీష,హెల్త్ అసిస్టెంట్ లు గొడిశాల భాస్కర్, రాంప్రసాద్ రెడ్డి, మోక్ష మేరీ, వైద్య సిబ్బంది హరికిషన్, సంధ్య, సులోచన ఆశా కార్యకర్తలు వ్యాక్సిన్ వేసుకుని బాలికలు పాల్గొన్నారు.

మూడు నెలల బకాయి వేతనాలు అందజేసిన సర్పంచ్.

పర్వతగిరి ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) :

వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం, ఏనుగల్ గ్రామపంచాయతీ సిబ్బందికి గత మూడు నెలలుగా బకాయి ఉన్న వేతనాలను సర్పంచ్ తొర్రి పద్మ కుమార్ యాదవ్ విడుదల చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిబ్బందికి వేతనాలు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, సిబ్బంది సంక్షేమం తనకు అత్యంత ప్రాధాన్యత అని తెలిపారు. గ్రామ అభివృద్ధి పనులు సమర్థవంతంగా కొనసాగాలంటే సిబ్బంది సంతోషంగా, నిబద్ధతతో పనిచేయడం అవసరమని పేర్కొన్నారు. సిబ్బంది ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుని వేతనాలను విడుదల చేసినట్లు చెప్పారు.

మూడు నెలలుగా జీతాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సిబ్బంది, వేతనాలు అందడంతో ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించిన సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మామిండ్ల సురేష్ పుట్టినరోజు 'రక్తదాన యజ్ఞం'!

75 మంది యువకుల రక్తదానం.. ఆదర్శంగా నిలిచిన సేవా కార్యక్రమాలు.

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) :

సమాజ సేవలో యువత భాగస్వాములు కావడమే నిజమైన పుట్టినరోజు వేడుక అని పలువురు నాయకులు కొనియాడారు. గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ రాజు సోదరుడు, కాంగ్రెస్ యువ నాయకులు మామిండ్ల సురేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తనయుడు కీర్తిశేషులు నాయిని విశాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు.

న్యూ శాయంపేట సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సోదరుడు నాయిని అమరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పుట్టినరోజున కేకులు కట్ చేయడం, పార్టీలు చేసుకోవడం కంటే, ఆపదలో ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని, ఇది సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పిలుపుతో సురేష్ అభిమానులు, డివిజన్ యువకులు పెద్ద ఎత్తున తరలివచ్చి 75 మంది రక్తదానం చేశారు.

సేవా కార్యక్రమాలతో సందడి:

రక్తదాన శిబిరం అనంతరం మామిండ్ల సురేష్, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం మలికాంబ మనోవికాసం కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, సురేష్ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ పై విద్యార్థులకు అవగాహన సదస్సు

రాయపర్తి ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి):

పీఎం శ్రీ జెడ్ పి హెచ్ ఎస్ కొండూరు పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు శ్రీమతి కొనతం పద్మలత అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్యావరణ పరిరక్షణ, బాలల హక్కుల పరిరక్షణ కార్యకర్త, సిడబ్ల్యూసి మెంబర్ విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీ దామోదర్ మాట్లాడుతూ పర్యావరణ కాలుష్యం వలన జరుగుతున్నటువంటి అనర్థాలు వాటిపరంగా మానవులు ఎదుర్కొంటున్న అనారోగ్య సమస్యలను వివరిస్తూ వీటిని అధిగమించడానికి గాను 4ఆర్'ఎస్ -రెడ్యూస్ రాయిస్ రీసైకిల్ రికవర్ అనే సూత్రాల ప్రాముఖ్యతను వివరించారు.అవసరానికి మించిన వనరులను వాడకూడదని,వాడిన వస్తువులను మళ్లీ ఉపయోగించుకోవాలని,చెత్తను వేరు చేసి పునర్వినియోగానికి పంపాలని,వనరులను తిరిగి పొందే విధానాలను ప్రోత్సహించాలని సూచించారు.అలాగే ఆయన ఓజోన్ పొరను కాపాడుకోవడం మన బాధ్యత అని, అది మనకు సూర్యుని హానికర కిరణాల నుండి రక్షణ ఇస్తుందని వివరించారు.ప్రకృతిని కాపాడితేనే మన భవిష్యత్తు సురక్షితంగా ఉంటుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి వివరించి, ప్లాస్టిక్ మరియు పాలిథిన్ కవర్ల వినియోగాన్ని పూర్తిగా మానేయాలని సూచించారు. వాటి స్థానంలో పర్యావరణానికి హానికరం కాని వస్తువులను ఉపయోగించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామ్ రెడ్డి, స్టాఫ్ సెక్రటరీ వివిఆర్ ఆచార్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, రఘు,నాగరాజు,శ్రీదేవి,శ్యాంసుందర్,బొజ్జా నాయక్,స్వామి,ఉషారాణి,శివకృష్ణ, అనితారాణి,రాజు, రమా,స్వరూప,వీ

తెలంగాణ జాగృతి పార్టీలో ఎస్పీకే సాగర్ చేరిక

జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 01 (వుదయం జిల్లా ప్రతినిధి):

తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు ఎస్ పి కే సాగర్ తెలంగాణ జాగృతి పార్టీలో చేరారు. బుధవారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ,మాజీ పార్లమెంట్ సభ్యురాలు జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో సాగర్ మిత్రబృందంతో కలిసి పార్టీలో చేరారు వరంగల్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి రాష్ట్ర నాయకులు ఎస్పీ కే సాగర్ ను కల్వకుంట్ల కవిత పార్టీలోకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు జాగృతి విధి విధానాలను గ్రామ గ్రామాన విస్తరింప చేయాలని జాగృతి ఆశయాలను తెలంగాణ బీసీ సమాజానికి అంకితం చేసేలా కృషి చేయాలని నిత్యం ప్రజా క్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకుని వారికి అండగా నిలవాలని సంక్షేమం కోసం పోరాడాలని కవిత సూచించడం జరిగిందని సాగర్ తెలిపారు

ఈ కార్యక్రమంలో పూతల నవీన్, ఎండి రియాజ్, గంధం రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ సంబంధం కోసం అమానుషం

భార్య, ఇద్దరు కుమారులను హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించిన భర్త

చెన్నారావుపేట ఏప్రిల్ 1 (వుదయం న్యూస్ ప్రతినిధి):

చేన్నారావు పేట మండలంలోని ఎల్లయ్యగూడెం గ్రామంలో

హైదరాబాద్ నగరంలోని మూసాపేట పరిసర ప్రాంతంలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది. అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నారని భావించి కట్టుకున్న భార్యతో పాటు ఇద్దరు చిన్న కుమారులను హత్య చేసి, అనంతరం ఆ ఘటనను ఆత్మహత్యగా చిత్రీకరించిన దారుణ సంఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, చెన్నారావుపేట మండలం బోడ మాణిక్యం తండాకు చెందిన బోడ స్రవంతి-ప్రవీణ్ దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. బోడ ప్రవీణ్, అదే తండాకు చెందిన బానోతు బద్రి-బిఖ్యా దంపతుల రెండో కుమార్తె స్రవంతిని ప్రేమ వివాహం చేసుకున్నారు. దాదాపు 14 సంవత్సరాల పాటు వారి దాంపత్య జీవితం సజావుగా సాగినప్పటికీ, గత రెండు సంవత్సరాలుగా ప్రవీణ్ మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకుని భార్యను చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో ఆ మహిళను రెండో వివాహం చేసుకున్న ప్రవీణ్, భార్యతో తరచూ గొడవలు పడుతూ దూరంగా ఉండేవాడు. కుటుంబ పెద్దలు పలుమార్లు పంచాయతీ నిర్వహించినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. రెండు రోజుల క్రితం నర్సంపేట ప్రాంతంలో మరోసారి పంచాయతీ జరగగా, ఇకముందు ఎలాంటి సంఘటనలు జరిగినా పూర్తి బాధ్యత తనదేనని ఒప్పుకొని, బాండ్ పేపర్ రాసి భార్యను తనతో తీసుకెళ్లాడు.అయితే ఇదంతా ముందే పథకం ప్రకారమే జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

సోమవారం హైదరాబాద్‌కు వెళ్లిన అనంతరం, మంగళవారం రాత్రి భార్యను చిత్రహింసలకు గురిచేసి, బిర్యానీలో విషం కలిపి ఇద్దరు కుమారులతో పాటు భార్యను హత్య చేసినట్లు ప్రాథమిక సమాచారం. అనంతరం వారిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

బాలికలకు రక్షణ కవచం 'హెచ్పివి' వ్యాక్సిన్

నేటి నుంచే పంపిణీ ప్రారంభం

డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హనుమకొండ, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) :

జిల్లాలోని బాలికల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, సర్వైకల్ క్యాన్సర్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్) నివారణకు ఇచ్చే హెచ్.పి.వి వ్యాక్సిన్ పంపిణీ నేటి నుండి ప్రారంభమైనట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని పట్టణ ఆరోగ్య కేంద్రాలు, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం, పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఆత్మకూరు, శాయంపేట, ఐనవోలు, వంగర, కమలాపూర్, ధర్మసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ టీకా అందుబాటులో ఉంటుంది. 14 ఏళ్లు నిండి, 15వ పుట్టినరోజు జరుపుకోబోయే బాలికలు ఈ వ్యాక్సిన్‌కు అర్హులు. అన్ని ప్రభుత్వ పనిదినాల్లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు వ్యాక్సిన్ వేయించుకోవచ్చు.కావలసిన పత్రాలు: టీకా కోసం వచ్చే బాలికలు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డును వెంట తీసుకురావాలి."భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ ముప్పు నుంచి రక్షణ పొందేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో కీలకం. ఈ టీకా వల్ల ఎలాంటి ఆరోగ్య ఇబ్బందులు తలెత్తవు. కావున, అర్హులైన బాలికల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ పిల్లలకు తప్పకుండా టీకా ఇప్పించాలి" అని డాక్టర్ అప్పయ్య కోరారు.

ఘనంగా పాస్టర్ కనకం కరుణాకర్ జన్మదిన వేడుకలు

హౌజ్ ఆఫ్ జాయ్ ఆశ్రమంలో అన్నదానం, ఫలాల పంపిణీ

కాజీపేట, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి) :

కేతాన్య కరుణ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పాస్టర్ కనకం కరుణాకర్ పుట్టినరోజు వేడుకలు బుధవారం కాజీపేటలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఫాతిమా నగర్‌లోని 'హౌజ్ ఆఫ్ జాయ్' ఆశ్రమంలో మానసిక దివ్యాంగుల మధ్య ఆయన తన జన్మదినాన్ని జరుపుకోవడం విశేషం.

సేవా కార్యక్రమాల వివరాలు:

ఆశ్రమ నివాసితులకు, వారిని సంరక్షిస్తున్న బ్రదర్స్‌కు మధ్య పాస్టర్ కరుణాకర్ కేక్ కట్ చేశారు.

అనంతరం ఆశ్రమంలో ఉన్న వారికి అన్నదానం చేయడంతో పాటు పండ్లు, స్వీట్లు, అరటిపండ్లను పంపిణీ చేశారు. ఆపన్నులకు సేవ చేయడంలోనే నిజమైన తృప్తి ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కేతాన్య కరుణ గ్లోబల్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షురాలు కమల, వైస్ చైర్మన్ రజిత, జిల్లా సతీష్, ఆశ గణేష్, యాకోబు, సంతు తదితరులు పాల్గొని పాస్టర్ కరుణాకర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆశ్రమ నిర్వాహకులు ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు.

ప్రముఖులకు గౌరవ డాక్టరేట్లు, ఇంటర్నేషనల్ అవార్డులు

– డాక్టర్ కాయితి శంకర్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 01 (వుదయం ప్రతినిధి):

సమాజంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి అమెరికాలోని లూసియానా యూనివర్సిటీ అందించే గౌరవ డాక్టరేట్లతో పాటు, 'అంబేద్కర్ పూలే ఇంటర్నేషనల్' అవార్డుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అవార్డు సెలక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డా. కాయితి శంకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవ, విద్య, వైద్యం, కళలు, జర్నలిజం, యోగా, కరాటే, బ్యూటీషియన్ మరియు రాజకీయ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారిని ఈ పురస్కారాలకు ఎంపిక చేస్తామన్నారు.ఎంపికైన వారికి ఈనెల 19న మహారాష్ట్రలోని పుణేలో అవార్డులను ప్రదానం చేయనున్నారు. ఆసక్తి గల వారు తమ వివరాలను ఈ నెల 10వ తేదీలోపు 9491322556 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు జట్టి రవికుమార్, కొంపల్లి సాగర్, విజయ్, అరుణ్, సృజన్, చందు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రజలకు అవగాహన

ఎంపీడీవో రామకృష్ణ నడి కూడా.

పరకాల ఏప్రిల్ 1 (వుదయం ప్రతినిధి) :



నడికూడ మండలంలోని అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన " *ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక " 99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా నేడు గురువారం రోజున ఏర్పాటు చేయుచున్నటువంటి గ్రామ సభలో ప్రజలు ఎక్కువ మంది పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలలో అవగాహన కల్పించుకుని వాటిని వినియోగించుకావాల్సిందిగా మరియు గ్రామ సమస్యల పరిష్కారం కోసం ప్రజా ప్రతినిధులు యువకులు మహిళా సంఘాలు గ్రామ ప్రజలు అందరూ భాగస్వాములు కావాల్సిందిగా నడి కూడా ఎంపీడీవో రామ రామ కృష్ణ కోరనైనది.

విగ్రహ ప్రతిష్టాత్మక హాజరై ప్రత్యేక పూజలు

చెన్నారావుపేట ఏప్రిల్ 1 (వుదయం న్యూస్ ప్రతినిధి)

చేన్నారావు పేట మండల కేంద్రంలోని కోనాపురం గ్రామం లో పెద్దమ్మ తల్లి బోనాలు అమరియు విగ్రహ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదాలు గ్రామ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని పాడి పంటలతో సుఖసంతోషాలతో నిండు నూరేళ్ళు

సంతోషంగా ఉండాలని పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రశాంత వాతావరణం లో హనుమాన్ జయంతి శోభా యాత్ర నిర్వహించాలి

జిల్లావ్యాప్తంగా రేపు నిర్వహించనున్న హనుమాన్ జయంతి వేడుకలు మరియు శోభాయాత్రల నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా పోలీస్ యంత్రాంగం సర్వసిద్ధమైంది. జిల్లా ఎస్పీ శ స్నేహ మెహ్రా, ఆదేశాను సారం.. పరిగి, తాండూరు, వికారాబాద్ డివిజన్ల పరిధిలో డీఎస్పీలు, సీఐలు మరియు ఎస్ఐల ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీలు, హనుమాన్ జన్మోత్సవ సమితి సభ్యులతో సమన్వయ సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, హనుమాన్ జయంతి శోభాయాత్రలు పూర్తిగా ప్రశాంత వాతావరణంలో జరగాలని సూచించారు. పోలీసులు నిర్దేశించిన మార్గాల్లోనే యాత్రలు సాగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు పూర్తి సహకారం అందించాలని కోరారు.ముఖ్యంగా శోభాయాత్రల్లో డీజే సౌండ్ సిస్టమ్స్ వినియోగానికి అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. యువత, నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శోభాయాత్ర సజావుగా సాగేందుకు పోలీసులు అన్ని విధాల సహకరిస్తారని, ప్రజలు కూడా పోలీసులకు మద్దతుగా నిలవాలని కోరారు. యాత్ర సాగే మార్గాల్లో సామాన్య ప్రజలకు, ముఖ్యంగా అంబులెన్స్ వంటి అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ఉత్సవ కమిటీలు తగిన సంఖ్యలో వాలంటీర్లను నియమించుకోవాలని సూచించారు. హనుమాన్ జయంతి వేడుకలు జిల్లాలో మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని, ప్రజలు చట్టాన్ని గౌరవిస్తూ పోలీసులకు సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే 'డైల్ 100' లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

పారాక్వాట్ పురుగుమందు పూర్తిగా నిషేధం

– రైతులు సహకరించాలని విజ్ఞప్తి

– జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి

వుదయం, సిద్దిపేట

పారాక్వాట్ పురుగుమందును నిషేధిం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్రవ్యాప్తంగా పారాక్వాట్ ఉత్పత్తులు, ఫార్ములేషన్లపై తాత్కాలిక నిషేధం విధించినట్లు సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి తెలిపారు. ఈ మేరకు సిద్దిపేటలో పత్రిక విలేకర్లతో ఆమె మాట్లాడారు. పారాక్వాట్ వాడకం వల్ల మనుషులు, పశువులు మరియు పర్యావరణంపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు ఏర్పడుతున్నట్లు నివేదికలు వెల్లడించడంతో, ప్రజల ఆరోగ్యం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని పేర్కొన్నారు. వ్యవసాయ & సహకార శాఖ జారీ చేసిన ఉత్తర్వులా ప్రకారం పారాక్వాట్ దాని ఉత్పత్తుల అమ్మకం, పంపిణీ, తయారీ, వినియోగం పూర్తిగా నిషేధించినట్లుతెలిపారు. ఈ నిషేధం తక్షణ ప్రభావంతో 60 రోజులపాటు అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు.ఈ ఆదేశాలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలోని రైతులు, ఎరువుల దుకాణదారులు, సంబంధిత వర్గాలు ఈ నిషేధాన్ని కచ్చితంగా పాటించాలని స్వరూపరాణి విజ్ఞప్తి చేశారు. ఈ కాలంలో పారాక్వాట్ వాడకాన్ని పూర్తిగా నివారించి, ప్రత్యామ్నాయ సురక్షిత పురుగుమందులు మరియు సమగ్ర పురుగుల నిర్వహణ (IPM) పద్ధతులను అనుసరించాలని సూచించారు.రైతుల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు స్థిరమైన వ్యవసాయం కోసం ఈ చర్యలు తీసుకున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారిని తెలిపారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం...

కోరుట్ల వుదయం

కోరుట్ల పట్టణ 17వ వార్డు గంగంపేటకు చెందిన మండ జ్యోతి కి కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని బుధవారం గృహప్రవేశం చేపట్టగా ఇట్టి గృహప్రవేశ వేడుకలకు మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ లతో కలిసి పాల్గొని రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా నెరవేరని పేద మధ్యతరగతి ప్రజల కల సహకారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో బిఆర్ఎస్ నాయకులు అవినీతికి పాల్పడి పెద్దపెద్ద భవంతులు కట్టుకున్నారు తప్ప పేద ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించలేదు అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన విధానంతో ప్రతి పేదవారి కి సొంత ఇంటి కల నెరవేర్చాలని సంకల్పంతో రాష్ట్రంలో ప్రతి మహిళకు పెద్దన్న పాత్ర పోషిస్తున్నారన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద మధ్యతరగతి ప్రజల కోసం అను నిత్యం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇల్లు లేని అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇంటినిర్మాణం కోసం ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందని ప్రొసిడింగ్ పత్రాలను తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతే ఆ విధంగా ఆ ఇంటి యజమాని ఖాతాలో డబ్బులు జమవుతాయని కావున ప్రొసీడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహ్మద్ స్థానిక వార్డు కౌన్సిలర్ సోగ్రాబి కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు సర్వం సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

ఐడీఓసీలో అధికారులకు, మిల్లర్లకు దిశానిర్దేశం

అకాల వర్షాల నేపథ్యంలో అప్రమత్తత అవసరం – రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశం

సిద్ధిపేట, వుదయం

జిల్లాలో రబీ (యాసంగి) 2025-26 సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోళ్లు సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా అధికారులు మరియు మిల్లర్లతో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ ఏడాది ధాన్యం దిగుబడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, అందుకు తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు మంచినీరు, టెంట్లు, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలి. రాత్రి వేళల్లో కూడా ఇబ్బంది లేకుండా కేంద్రం సరిహద్దుల వరకు స్పష్టమైన లైటింగ్ ఏర్పాటు చేయాలి. అకాల వర్షాల ముప్పు

ఉన్నందున, ధాన్యం తడవకుండా ఎత్తైన ప్రదేశాల్లో కేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.పంటను రోడ్లపై ఆరబెట్టవద్దని, కల్లాల్లోనే బాగా ఆరబెట్టిన తర్వాతే కేంద్రాలకు తీసుకు వచ్చేలా రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కోరారు. ధాన్యం నాణ్యత ప్రమాణాల విషయంలో రైతుల నుంచి ముందే సమ్మతి తీసుకోవాలని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం లోడింగ్ పూర్తి చేసి, మధ్యాహ్నం కల్లా ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా ప్రణాళిక రూపొందించాలి. మిల్లుల సామర్థ్యాన్ని ముందుగానే సమీక్షించి, అవసరమైతే అదనపు నిల్వ స్థలాన్ని సిద్ధం చేసుకోవాలి. ప్రతి కేంద్రంలో మాయిశ్చర్ మీటర్లు, గన్నీ బ్యాగులు తగినంత సంఖ్యలో ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో లోపాలు తలెత్తితే సంబంధిత అధికారులపై, ముఖ్యంగా ఎఫ్ఏక్యూ ప్రమాణాల ధృవీకరణలో నిర్లక్ష్యం చేసే వ్యవసాయ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. రైతులు పండించిన ప్రతి గింజను మద్దతు ధరతో కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకుండా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై అధికారులు తనూజ, గోపీకృష్ణ, ఎల్‌డీఎం హరిబాబు, మార్కెటింగ్ అధికారి నాగరాజు, అడిషనల్ డీఆర్డీఏ సుధీర్ బాబు, మెప్మా పీడీ హన్మంత్ రెడ్డి మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కోటపల్లి మండలం లోని మోత్కుపల్లి గ్రామ పంచాయతీ కి జాతీయ స్థాయి పంచాయతీ అవార్డు

హర్షం వ్యక్తం చేసిన రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్

జాతీయ స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన గ్రామ పంచాయతీలకు ఇచ్చే ప్రతిష్టాత్మక "దీన్ దయళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల"కు గాను జిల్లా పరిధిలోని కోట్పల్లి మండలం, మోత్కుపల్లి గ్రామ పంచాయతీ ఎంపిక కావడం పట్ల రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ దీపక్ తివారి హర్షం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో రెండుగ్రామ పంచాయతీలు ఈ అవార్డుకు ఎంపికయ్యాయి.వికారాబాద్ జిల్లా పరిధిలోని కోట్పల్లి మండలము మోత్కుపల్లి గ్రామ పంచాయతీ మరియు సంగారెడ్డి జిల్లా సంగారెడ్డి మండలము లోని ఫసల్వాడి గ్రామ పంచాయతీలు ఎన్నిక కాబడ్డాయి. ముఖ్యంగా, వికారాబాద్ జిల్లా కోట్ పల్లి మండలము మోత్కుపల్లీ గ్రామ పంచాయతీకి "గుడ్ గవర్నన్స్" విభాగంలో అవార్డు రావడం జరిగింది. ఇందులో భాగంగా, గ్రామ స్థులందరికి ఆన్లైన్ పౌరసేవలు అందించుట, భారత్ నెట్ మరియు CSC సేవలు అందుబాటులో నుండుట, 100% గ్రామ పంచాయతీ ఆదాయ వ్యయాలను, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను ఆన్లైన్ వెబ్సైట్ (e-gram swaraj) లో పొందు పరుచుట. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు PMJDY, PM-MUDRA, PM-KISAN, UMANG, MGNREGS(VBG - RAMG) మరియు PMG-DISHA వంటి పథకాలను డిజిటల్ ప్లాటఫోరమ్ ద్వారా పౌరులకు అందించుట. పారదర్శకంగా మరియు జవాబుదారితనం తో కూడుకున్న గ్రామ సభలు మరియు గ్రామ పంచాయతీ సమావేశాలను సమర్ధవంతంగా నిర్వహించుట తగిన గ్రామ పంచాయతీ రికార్డులను సమర్ధవంతంగా నిర్వహించినందుకు గాను ఈ అవార్డు లభించింది, ఇందుకు గాను తెలంగాణ రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మరియు వికారాబాద్ జిల్లా కలెక్టర్ శ్రీ. దీపక్ తివారీ గారు హర్షం వ్యక్తం చేశారు. మోత్కుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలకు, MPO, MPDO, DLPO మరియు DPO (జిల్లా పంచాయతీ అధికారి)లను వారు అభినందించారు.

జనగణన పూర్తిస్థాయిలో పారదర్శకంగా జరగాలి..అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల వుదయం

జనగణన-2027లో భాగంగా ఇండ్ల గణనను పూర్తిస్థాయిలో పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జనగణన-2027 ఫేస్-1 (గృహ గణన) పై ఫీల్డ్ ట్రైనర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనగణన కార్యక్రమంలో భాగంగా ఇండ్ల గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. జనగణన దేశ అభివృద్ధికి ముఖ్యమైన ప్రాథమిక సమాచార సేకరణ ప్రక్రియ అని తెలిపారు. ప్రతి అంశాన్ని ఖచ్చితంగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనగణన క్షేత్రస్థాయిలో పనిచేసే ఎన్యుమరేటర్ల పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. ఈనెల 18 నుండి క్షేత్రస్థాయి సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ నిర్వహించాలని పేర్కొన్నారు. జనగణనలో మొబైల్ యాప్‌లు, డిజిటల్ పరికరాల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వబడుతున్నదని తెలిపారు. తద్వారా డేటాను వేగంగా మరియు తప్పులు లేకుండా సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ పాపయ్య, ప్రిన్సిపాల్ ఐటీఐ రామ్ మోహన్, ట్రైనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ఎన్ని నిధులైన అందిస్తా.... తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి

తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నుండి తాండూరు డివిజన్ తాండూరు మండలం కోత్లాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ప్రతి సంవత్సరం జాతర ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారు ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడమే కాకుండా గూగ్లీలో వెబ్ సెట్టలు ప్రచారం నిర్వహించేందుకు ప్రభుత్వం తరపున చేపడతామని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం తాండూరు మండల పరిధిలోని కొత్తలాపూర్ గ్రామంలో వెలిసిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం నూతన కార్యవర్గాన్ని కి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించారు చైర్మన్ గా ప్రవీణ్ రెడ్డి పటేల్, కార్యవర్గ సభ్యులుగా కాపు సుజాత, పొట్టి నాయక్ చావన్, చెవిటి నరసింహులు, జినుగుర్తి రాజు గౌడ్, చాకలి రాజు, రాయపల్లి లక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు అనంతరం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఇందు ముస్లిం క్రిస్టియన్స్ లకు ప్రజా ప్రభుత్వ పాలనలో సముచితస్థానం కల్పిస్తున్నామని అన్నారు నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు తాండూరు నియోజకవర్గంలో ఉన్న అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తానన్నారు అన్ని మతాలకు అన్ని కులాలకు సమచిత స్థానం కల్పిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రకళ వెంకట్రాం రెడ్డి, మాజీ దేవాదాయ శాఖ చైర్మన్ నవీన్ రెడ్డి,తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జే నాగప్ప, డిసిసిబి మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్రెడ్డి, పటేల్ ప్రదీప్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, వడ్డే శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచులు సుదర్శన్ రెడ్డి పాండు శ్రీనివాస్ విజయ్ పటేల్ ప్రవీణ్ గౌడ్, జగదీష్, కాంగ్రెస్ పార్టీ తాండూర్ డివిజన్ అధ్యక్షులు అనిల్ కుమార్, పురుషోత్తం రెడ్డి మాదేవి లత, హర్షవర్ధన్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, ఉదయ్ భాస్కర్ రెడ్డి, నారాయణ గౌడ్ మేఘనాథ్ గౌడ్, దేవాదాయ శాఖ వికారాబాద్ జిల్లా ఇన్స్పెక్టర్ ప్రణీత్ కుమార్, ఈవో శేఖర్ గౌడ్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కిరణ్ సాగర్ ప్రమాణ స్వీకారం

న్యాయవాదుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తా..

గజ్వేల్, వుదయం

సిద్దిపేట జిల్లా గజ్వేల్ కోర్టు ప్రాంగణం బుధవారం సందడిగా మారింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఘన విజయం సాధించిన గజ్వేల్ బార్ అసోసియేషన్ నూతన పాలకవర్గం అత్యంత వైభవంగా ప్రమాణ స్వీకారం చేసింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కిరణ్ సాగర్ తో పాటు నూతన కార్యవర్గ సభ్యులు ఎన్నికల అధికారులు మరియు సీనియర్ న్యాయవాదుల సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధ్యక్షులు కిరణ్ సాగర్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో గెలిపించిన న్యాయవాద మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గజ్వేల్ బార్ అసోసియేషన్ ప్రతిష్టను మరింత పెంచడానికి, అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి, వారి సంక్షేమానికి ఎల్లవేళలా ముందుంటానని స్పష్టం చేశారు. సమిష్టి కృషితో కోర్టులో బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా అందరితో సమ న్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని పేర్కొన్నారు. నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు కిరణ్ సాగర్ తో పాటు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో:ఉపాధ్యక్షులు: నరేష్ చారి, ప్రధాన కార్యదర్శి: కరుణాకర్, సహాయ కార్యదర్శి: ఉమారాణి, కోశాధికారి: అశోక్, క్రీడలు & లైబ్రరీ: అబ్దుల్ గఫార్ఎగ్జిక్యూటివ్ మెంబర్లు: రామకృష్ణ, పరమేశ్వర్, అనూష, అంజలి. ఈ కార్యక్రమానికి హాజరైన తోటి న్యాయవాదులు, సీనియర్ సభ్యులు నూతన కార్యవర్గానికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్ ఎన్నికల అధికారి ప్రశాంత్ కుమార్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ ముగిసింది. కార్యక్రమంలో అధిక సంఖ్యలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అసైన్డ్ భూమి అక్రమ కేటాయింపు ఆరోపణలు రైతు వేధింపులపై కేసు దర్యాప్తు కోరిన ఎమ్మెల్యే

సంగారెడ్డి, వుదయం

సంగారెడ్డి మండలం కొత్లాపూర్ గ్రామంలో అసైన్డ్ భూమి అక్రమ కేటాయింపు, రైతు వేధింపుల ఆరోపణలతో క్రైమ్ వివాదం చెలరేగింది. సర్వే నంబర్ 294/2లో సుమారు 3 ఎకరాల 20 గుంటల భూమిని టీజీఐఐసీ (TGIIC) పేరుతో కుసుమ్ కుమార్‌కు కేటాయించినట్లు వచ్చిన సమాచారంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది.కొండాపూర్ మండలం కొత్లాపూర్ గ్రామానికి చెందిన రాజ్ మహమ్మద్ అనే రైతు గత 50 సంవత్సరాలుగా ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అయితే ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా, సరైన పరిహారం చెల్లించకుండా భూమిని ఇతరులకు కేటాయించడం అక్రమమని బాధితుడు ఆరోపించాడు.ఈ ఘటనలో మరింత ఆందోళనకర విషయం ఏమిటంటే, పోలీసుల సహకారంతో రైతును బెదిరించడం, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడం, సాగులో ఉన్న కంది పంటను ధ్వంసం చేయడం వంటి చర్యలు చోటుచేసుకున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ చట్టవిరుద్ధ చర్యలుగా పరిగణించబడుతున్నాయి.ఈ ఘటనపై స్పందించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు, మొత్తం వ్యవహారంపై అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో APIIC ద్వారా కూడా ఈ భూమిని ఇతరులకు కేటాయించే ప్రయత్నాలు జరిగాయని పేర్కొన్నారు.అక్రమ భూమి కేటాయింపు, అధికార దుర్వినియోగం, రైతు వేధింపుల అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసి కోరారు. బాధిత రైతుకు న్యాయం చేయడంతో పాటు, సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు."నా నియోజకవర్గంలో అక్రమాలు జరిగితే ఊరుకునే ప్రసక్తే లేదు. బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతాను" అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు స్పష్టం చేశారు.

మహిళా డిగ్రీ కళాశాలలో రుచుల సంబరం – ఫుడ్ ఫెస్టివల్ ఆకట్టుకుంది

సంగారెడ్డి, వుదయం :

స్థానిక మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ సందడి నడుమ జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల రుచికరమైన ఆహార పదార్థాలను స్టాళ్లలో ప్రదర్శించారు. సంప్రదాయ వంటకాలు నుండి ఆధునిక ఫాస్ట్ ఫుడ్ వరకు అనేక రకాల వంటలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆహార పదార్థాలను కొనుగోలు చేసి విద్యార్థినుల ప్రతిభను ప్రశంసించారు. కార్యక్రమం మొత్తం ఉల్లాసభరిత వాతావరణంలో సాగింది.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అరుణతో పాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. ఫుడ్ ఫెస్టివల్ ద్వారా విద్యార్థినుల్లో ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సమావేశం బహిష్కరించిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు

కోరుట్ల, వుదయం

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశం బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించగా పెట్టి సమావేశాన్ని భారత రాష్ట్ర సమితి పార్టీ కౌన్సిలర్లు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ ప్రభుత్వం పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా వ్యవహరిస్తోందన్నారు రెండు సంవత్సరాలుగా పట్టణంలో వార్డుల్లో ఎలాంటి కనీస సౌకర్యాలు మెరుగుపర్చకుండా ఇపుడు ప్రజా పాలన అంటూ హడావుడి చేస్తున్నారని మండిపడ్డారు. అధికారులకు పన్నులు వసూలుపై ఉన్న శ్రద్ధ సౌకర్యాలు మెరుగుపర్చడం మీద లేదన్నారు. పేదవారికి ఒక రకంగా పెద్ద వారికి ఒకరకంగా వ్యవహరిస్తున్నారన్నారు పేద వారు పన్ను చెల్లించకుంటే వారి కరెంటు భగీరథ నల్లా కనెక్షన్లు తొలగించారన్నారు. ఇపుడు ప్రజా పాలన అంటూ వార్డుల్లో ఏం సాధించామని కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు ఈ ప్రభుత్వంలో ప్రకటనలు మాత్రమే గొప్పవని ఆచరణ మాత్రం శూన్యమని ఇప్పటికైన అధికారులు వార్డు సమస్యలపై స్పందించి వాటి పరిష్కరించాలని అప్పుడే నిజమైన ప్రజా పాలన అని అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వసీం హఫీజ్ బాబా పొట్ట సురేందర్ ఎండి మోసిన్ కొక్కెర మహేష్ యాదవ్ నాయకులు ఎలుగురి కిరణ్ జాల వినోద్ టేకుల నరేశ్ ఎండి ఆర్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరవ వార్డులు కౌన్సిలర్ కార్యాలయం ప్రారంభం...

కోరుట్ల వుదయం

కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎఖీన్ పూర్ 6వ వార్డులో స్థానిక కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి లు కౌన్సిలర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయగా ఇట్టి కార్యాలయాన్ని కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరు మల వసంత గంగాధర్ లతో కలిసి ప్రారంభించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడు తూ వార్డు ప్రజలకు ఏ సమస్య ఉన్నా స్థానిక కౌన్సిలర్ దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగ రావు తోపాటు కోరు ట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వైస్ చైర్మన్ షాహిద్ ఉల్ అహ్మద్ స్థానిక వార్డు కౌన్సిలర్ మేడిపల్లి శిరీష శేఖర్ రెడ్డి పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.